జన తరంగం

- కోలాహలంగా ద్వారంపూడి నామినేషన్
- విజయోత్సవాన్ని తలపించేలా ర్యాలీ
- భారీ క్రేన్లతో గజమాలలు, పూలవర్షం
- కేరళ వాయిద్యాలు, డప్పులతో సందడి

కాకినాడ: ఉవ్వెత్తున ఎగసిపడ్డ కెరటంలా జన తరంగం తరలివచ్చింది. అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజల కోలాహలం మధ్య వైఎస్సార్ సీపీ కాకినాడ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు వెంట రాగా, విజయోత్సవాన్ని తలపించే రీతిలో పండగ వాతావరణంలో రెండు సెట్ల నామినేషన్లను సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావుకు అందజేశారు. ఆయన సతీమణి ద్వారంపూడి మహాలక్ష్మి కూడా మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

ఆలయాల సందర్శన

నామినేషన్‌కు వెళ్లే ముందు ఎమ్మెల్యే ద్వారంపూడిని ఆశీర్వదిస్తూ ఆయన ఇంటి వద్ద పాస్టర్లు ప్రార్థనలు చేశారు. అనంతరం సతీమణి మహాలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి తొలుత సాంబమూర్తి నగర్‌లోని వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని, జగన్నాథపురం దర్గాను సందర్శించి ప్రార్థనలు చేశారు. మరికొన్ని ఆలయాలను కూడా ఆయన దర్శించారు. అనంతరం ఆనందభారతి గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. అక్కడ హిందూ, ముస్లిం, క్రైస్తవ పెద్దలు సర్వమత ప్రార్థనలు చేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే ద్వారంపూడి ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆయా మత పెద్దలు ఆశీర్వాదమిచ్చారు.

భారీ ర్యాలీగా..

అశేష జనవాహినితో ఆనందభారతి గ్రౌండ్స్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఆయన సతీమణి మహాలక్ష్మి, ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ఇతర నేతలతో కలిసి భారీ ర్యాలీగా నామినేషన్ వేసేందుకు బయలుదేరారు. దారి పొడవునా.. జై జగన్, జై ద్వారంపూడి నినాదాలతో రహదారులన్నీ మార్మోగాయి. నగరంలోని అన్ని డివిజన్ల నుంచి వేలాదిగా బైక్‌లు, ఆటోల్లో తరలివచ్చిన ప్రజలు, అభిమానులతో సినిమా రోడ్డు, వైఎస్సార్ ఫ్లైఓవర్ మీదుగా ఓపెన్ టాప్ వాహనంపై ఎమ్మెల్యే ద్వారంపూడి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ కొనసాగించారు. పెద్ద ఎత్తున మోటార్ బైకులకు జెండాలు తగిలించి సందడి చేశారు. వైఎస్సార్ కాంస్య విగ్రహం వద్ద పార్టీ అభిమాని ముమ్మిడి పవన్ ఆధ్వర్యంలో భారీ క్రేన్‌తో గులాబీ పూల వర్షం కురిపించారు. అక్కడే రాజీనామా చేసిన మహిళా వలంటీర్లు గుమ్మడికాయలతో ఎమ్మెల్యే ద్వారంపూడికి దిష్టి తీశారు. స్ఫూర్తిదాయక పాటలకు కార్యకర్తలు డ్యాన్సులు చేశారు. అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ ముందు భాగంలో ఏర్పాటు చేసిన గుర్రాలతో స్వారీ చేస్తూ, మరి కొంతమంది అభిమానులు సందడి చేశారు. డాల్ఫిన్ రెస్టారెంట్ వద్ద నల్లమిల్లి మాచారెడ్డి, బదిరెడ్డి వెంకన్న ఆధ్వర్యంలో క్రేన్లతో పూలు చల్లారు. కార్యకర్తలు అభిమానులకు మజ్జిగ పంపిణీ చేశారు. భానుగుడి జంక్షన్ వద్ద న్యాయవాదులు, వైశ్య ప్రముఖులు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. అక్కడ ఏపీఐఐసీ డైరెక్టర్ బసవ అశోక్, వైశ్య ప్రముఖులు వేర్వేరుగా గజమాలలతో ద్వారంపూడికి స్వాగతం పలికారు. కేరళ వాయిద్యాలు, డప్పులు, కోలాటం, తీన్మార్, సంప్రదాయ నృత్యాలతో ర్యాలీ జరిగే ప్రాంతమంతా కోలాహలంగా మారింది.

విజయోత్సవాన్ని తలపించేలా..

వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారంపూడి నామినేషన్ పర్వమంతా విజయోత్సవాన్ని తలపించేలా సాగింది. వేలాదిగా తరలివచ్చిన అభిమానులతో నగరమంతా సందడి నెలకొంది. ఇది నామినేషన్ ర్యాలీనా? విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నారా? అన్నట్టుగా సాగింది.

రెండు సెట్ల నామినేషన్లు

వేలాది మంది అభిమానులు వెంట రాగా, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి రెండు సెట్ల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావుకు అందజేశారు. అలాగే ఆయన సతీమణి మహాలక్ష్మి కూడా మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియలో ద్వారంపూడి దంపతులతో పాటు, వైశ్య ప్రముఖులు పెద్ది రత్నాజీ, సమయమంతుల కాశి, న్యాయవాది అయ్యంగారి వెంకటేష్ తదితరులున్నారు. నామినేషన్ ప్రక్రియలో వీరి వెంట ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,, కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, సిటీ నియోజకవర్గ పరిశీలకుడు అద్దంకి ముక్తేశ్వరరావు, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, పార్టీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఏఎంసీ చైర్ పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, మత్స్యకార నాయకులు కాటాడి జానకిరామ్, వివిధ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, కన్వీనర్లు గృహ సారథులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


ఆర్‌ఓ జె.వెంకటరావుకు నామినేషన్ పత్రాన్ని సమర్పిస్తున్న ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి


ద్వారంపూడి నామినేషన్‌కు ర్యాలీగా వెళ్తున్న అశేష జన సందోహం


వైఎస్సార్ సీపీ కాకినాడ సిటీ అసెంబ్లీ అభ్యర్థి ద్వారంపూడికి దిష్టి తీస్తున్న మహిళలు


ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి నామినేషన్ ర్యాలీలో డప్పు వాయిద్యకారుల సందడి

అభిమాన సంద్రం

- అట్టహాసంగా వైఎస్సార్ సీపీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబు నామినేషన్
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు
- కిక్కిరిసిన సర్పవరం జంక్షన్
- వైద్యనగర్ క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీ

కాకినాడ రూరల్: తీర నగరం అభిమాన జన సంద్రంతో కిక్కిరిసింది. కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు నామినేషన్ పర్వం సోమవారం అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గ పరిధిలోని కాకినాడ రూరల్, అర్బన్‌లోని 8 డివిజన్లు, కరప మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. రమణయ్యపేట వైద్యనగర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రచార చైతన్య రథంపై విజయ శంఖం పూరించి, అభిమానులకు అభివాదం చేస్తూ.. ర్యాలీగా నామినేషన్ దాఖలకు కన్నబాబు పయనమయ్యారు. వైద్యనగర్, వినాయక కేఫ్, నాగమల్లి జంక్షన్, ఆశ్రమ పబ్లిక్ స్కూల్, బోట్‌క్లబ్, స్పెన్సర్స్ సెంటరు మీదుగా వేలాది బైక్‌లు, వాహనాలతో ర్యాలీగా సర్పవరం జంక్షన్‌కు చేరుకున్నారు. దారి పొడవునా వేచి ఉన్న అభిమానులు ఆయనకు అభివాదం చేయగా, వారికి రెండు చేతులు జోడించి నమస్కారిస్తూ ముందుకు సాగారు. మెయిన్‌రోడ్డులో బోట్ క్లబ్ నుంచి సర్పరవం జంక్షన్ వరకు మహిళలు ఆయనకు హారతులు పట్టారు. గుమ్మిడి కాయలతో దిష్టి తీశారు. అనంతరం సర్పవరం జంక్షన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్‌ఓ ఆఫీసుకు కాలినడకను వెళ్లారు. కన్నబాబుతో పాటు, ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, తండ్రి కురసాల సత్యనారాయణ, జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, గణేష్ తదితరులు ఉన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇట్ల కిశోర్‌కు రెండు సెట్ల నామినేషన్లను కన్నబాబు సమర్పించారు.

అఖండ మెజార్టీతో విజయం సాధిస్తున్నాం

నామినేషన్ దాఖలు అనంతరం కన్నబాబు మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశానని, వేలాదిగా అభిమానులు తరలివచ్చి మద్దతు తెలిపారని చెప్పారు. నామినేషన్ ఘట్టం ఓ చరిత్రగా మిగులుతుందని, కాకినాడ రూరల్‌లో అఖండ మెజార్టీతో విజయం సాధిస్తున్నామని స్పష్టం చేశారు. మరోసారి విజయం సాధించి, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులు, ప్రజల దీవెనలు తనకున్నాయన్నారు. ఐదేళ్లలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని, పెద్ద ఎత్తున అభివృద్ధి చేశామన్నారు. నామినేషన్ పర్వానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

పాత ఇంటి వద్ద పూజలు

వైఎస్సార్ సీపీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కన్నబాబు సెంటిమెంట్‌కు పెద్ద పీట వేశారు. కాకినాడ రూరల్ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా కన్నబాబు విజయం సాధించారు. గతంలో తాను నివాసం ఉన్న వెంకట్‌నగర్‌లోని పాత ఇంటి వద్ద సోమవారం ఉదయమే పూజలు నిర్వహించారు. తన నామినేషన్ దాఖలులో ప్రతిపాదితులు ఎస్సీ, బీసీ, ఓసీ సామాజికవర్గాలకు చెందిన వారుండడం సెంటిమెంట్‌గా భావిస్తూ, ఆ విధంగానే ప్రతిపాదితులను ఆర్వో వద్దకు తనతో తీసుకువెళ్లారు.


కురసాల కన్నబాబు నామినేషన్ కార్యక్రమానికి హోరెత్తిన అభిమానుల ర్యాలీ


ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు ఇస్తున్న వైఎస్సార్ సీపీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు


నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్

ఎంపీ సహా ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ గెలుస్తాం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబు

కాకినాడ రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ ఎంపీ స్థానంతో పాటు, జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలనూ గెలుస్తున్నామని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు అనంతరం ప్రచార వాహనంపై అభిమానులనుద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు వేలాదిగా నామినేషన్ ఘట్టంలో పాల్గొన్నారన్నారు. 175 స్థానాలకు 175 గెలుస్తామన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటనతో కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. తనకు 40 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకొనే చంద్రబాబు ఎందుకు కట్టకట్టుకుని వచ్చారని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొలేకే కూడగట్టుకుని వస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు కురసాల సత్యనారాయణ, కల్యాణ్ కృష్ణ, జెడ్పీటీసీలు నురుకుర్తి వెంకటేశ్వరరావు, యాళ్ల సుబ్బారావు, కరప ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, జేఎన్‌టీయూకే వీసీ సభ్యుడు బెజవాడ సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను, జంగా గగారిన్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పది ఫలితాల్లో 'ప్రగతి' ప్రతిభ


కె.తేజశ్రీ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి కె.తేజశ్రీ 590 మార్కులు సాధించి ప్రతిభ చూపిందని ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ నూతలపాటి పూర్ణచంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బి.కౌషల్, కేఎస్ ప్రతిజ్ఞ 589, కేవీవీ దుర్గేష్, జీఎల్ వైష్ణవి, బీఎల్ సాత్విక 588 మార్కులు సాధించారని చెప్పారు. గణితం, సైన్స్‌లో వందకు వంద మార్కులు వచ్చాయన్నారు. పరీక్షలకు 308 మంది హాజరు కాగా, 585కు పైగా 8 మంది, 580కు పైగా 15 మంది, 570కు పైగా 39, 560కు పైగా 69 మంది, 550కు పైగా 90, 500కు పైగా 173 మంది మార్కులు సాధించారన్నారు. కాకినాడ, పెద్దాపురం, జగపతినగరం, రాజమహేంద్రవరం బ్రాంచ్‌ల్లో మంచి మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను డైరెక్టర్ హిమబిందు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

నేడు ఉప్పాలమ్మ తీర్థం

కరప: మండల కేంద్రమైన కరప గ్రామదేవత ఉప్పాలమ్మ తీర్థం మంగళవారం జరగనుంది. ఏటా చైత్రమాసంలో పౌర్ణమి రోజున తీర్థం జరుగుతుంది. గ్రామంలో 15 రోజులు ముందు నుంచి అమ్మవారి ప్రతిరూపమైన గరగలను ఊరేగించి, ముందురోజు రాత్రి జాతర నిర్వహిస్తారు.

మోడరన్ పెంటాథలాన్‌లో కాకినాడకు ద్వితీయ స్థానం


ద్వితీయ స్థానంలో నిలిచిన కాకినాడ జిల్లా జట్టు

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): నెల్లూరు జిల్లా కావలి డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏడో అంతర్ జిల్లాల మోడరన్ పెంటాథలాన్ పోటీలు సోమవారం జరిగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గుంటూరు, కాకినాడ, కృష్ణా జిల్లాలు నిలిచాయి. మోడరన్ పెంటాథలాన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజేతలకు మెడల్స్, ట్రోఫీలు అందజేశారు. కాకినాడ జట్టుకు కోచ్‌లుగా ఫణీంద్రకుమారి, సూర్య వ్యవహరించారు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ పోగ్రాం ప్రారంభం

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకేలో సివిల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ గగూల్ ఎర్త్ ఇంజిన్ ఫర్ జియోస్పేషియల్ టెక్నాలజీపై ఫ్యాకల్టీ సోమవారం డెవలప్‌మెంట్ పోగ్రాం నిర్వహించారు. వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు ప్రారంభించారు. దీనికి 50 మందిని ఎంపిక చేసి, ఆరు రోజుల పాటు కార్యక్రమం నిర్వహించనున్నారు.

నలుగురు నామినేషన్ల దాఖలు

కాకినాడ: కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి సోమవారం నలుగురు అభ్యర్థులు ఐదు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఆయా అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావుకు అందజేశారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి (వైఎస్సార్ సీపీ) రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, ద్వారంపూడి మహాలక్ష్మి (వైఎస్సార్ సీపీ), కాట్రు నాగబాబు (తెలుగు నవగర్జన), మడికి ప్రభాకరరావు (స్వతంత్ర) ఒక్కొక్క సెట్ నామినేషన్ వేశారు. నామినేషన్లను ఈ నెల 25వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరిస్తామని రిటర్నింగ్ అధికారి వెంకటరావు స్పష్టం చేశారు.


నామినేషన్ వేస్తున్న ద్వారంపూడి మహాలక్ష్మి

ఆకట్టుకున్న శ్రీప్రకాష్ గస్టో


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రికిన్ గోమాల్

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్స్ ఆధ్వర్యంలో కాకినాడ దంటు కళాక్షేత్రంలో సోమవారం రాత్రి నిర్వహించిన గస్టో కార్యక్రమం అందరినీ ఆకట్టుకొంది. యాక్టర్, డైరెక్టర్ రికిన్ గోమాల్ ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. షేక్‌స్పియర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు స్కూల్ డైరెక్టర్ విజయ ప్రకాష్ తెలిపారు. తమ విద్యార్థులు వివిధ లలిత కళల్లో కూడా ప్రావీణ్యం సంపాదించారన్నారు. విద్యార్థులు థియేటర్స్ ఆర్ట్స్‌లో నేర్చుకున్న నాటికల్లో మెళకువలను గస్టో కార్యక్రమంలో ప్రదర్శించారన్నారు. ఆరు లఘు నాటికలు ప్రదర్శించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా యాక్టర్, డైరెక్టర్ రికిన్ గోమాల్, వైఎస్సార్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులో గొప్పగా లఘు నాటికలు ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవీఎస్ మూర్తి, కో-ఆర్డినేటర్లు ప్రశాంతి, అశిత్‌కుమార్‌రామ్ పాల్గొన్నారు.

సమాచార కేంద్రం పరిశీలన

కాకినాడ సిటీ: ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమాచార కేంద్రాన్ని ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన సోమవారం సందర్శించారు. మీడియా సర్టిఫికేషన్, మీడియా మానిటరింగ్ కమిటీ పనితీరు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఇస్తున్న ప్రచార అనుమతుల వివరాలు, మీడియా సమాచార కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సమాచారం తదితర వాటిని తెలుసుకున్నారు. సమాచార శాఖ డీడీ డి.నాగార్జున ఉన్నారు.

కన్నబాబు నామినేషన్‌కు తరలివెళ్లిన నేతలు


కరప నుంచి ర్యాలీగా వెళుతున్న జెడ్పీటీసీ సుబ్బారావు తదితరులు

కరప: వైఎస్సార్ సీపీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కరప మండలంలోని 23 గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు ర్యాలీలుగా తరలివెళ్లారు. జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీలు బొమ్మిడి వీర్రాఘవులు, పాట్నీడి భీమేశ్వరరావు, మండల అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, ఏఎంసీ చైర్మన్ కర్నాసుల సీతారామాంజనేయులు, మండల ఆహార సలహా మండలి చైర్మన్ కోట వెంకటేశ్వరరావు, జేఎస్‌సీ కన్వీనర్ కాదా వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు పెంకే సత్తిబాబు, తదితరులు వెళ్లి, కన్నబాబుతో కల్సి ర్యాలీలో పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో మానవాళికి ముప్పు

కాకినాడ సిటీ: ప్లాస్టిక్ కాలుష్యంతో మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ హైస్కూల్‌లో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.

30 వేల ఇళ్లు నిర్మించి ఇస్తా..

- మత్స్యకారులకు పరిహారం ఇప్పిస్తా..
- టిక్కెట్ ఇచ్చినందుకు సీఎంకు థ్యాంక్స్
- ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి



కాకినాడ: రానున్న ఎన్నికల్లో తనను మరోసారి గెలిపిస్తే ఇప్పటికే స్థలాలిచ్చిన 30 వేల మంది లబ్ధిదారులకు 18 నెలల్లో సొంతింటి కల సాకారం చేస్తానని వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం నామినేషన్ వేసిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2019లో ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి ముందు, ఎన్నికయ్యాక ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుని వచ్చే ఎన్నికల్లో తనకు మరోసారి అవకాశమివ్వాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, కాకినాడలో గతంలో ఏ ఎమ్మెల్యే హయాంలో జరగని విధంగా తాను చేసిన అభివృద్ధే వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూడా పెద్ద మనస్సుతో తనను దీవించి, ఆదరించి మరో ఐదేళ్లు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, అభివృద్ధికి పాటుపడిన తనను గుర్తించి మళ్లీ పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మళ్లీ గెలిచాక 30 వేల ఇళ్ల నిర్మాణంతో పాటు, ఓఎన్‌జీసీ కారణంగా నష్టపోయిన మత్స్యకారులందరికీ పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. సముద్ర వేటనే జీవనాధారంగా చేసుకుని జీవించే మత్స్యకారులు చమురు సంస్థల కారణంగా ఎంతో నష్టపోయారని, వీరందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాటకు కట్టుబడి పనిచేసే తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.

అందరికీ థ్యాంక్స్..

నామినేషన్ కార్యక్రమాన్ని సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే ద్వారంపూడి ధన్యవాదాలు తెలిపారు. కాకినాడ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున హాజరై భరోసానిచ్చిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, అభిమానికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు.

26, 27 తేదీల్లో సింపోజియం

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకేలో ఈ నెల 26, 27 తేదీల్లో ఎస్పార్క్-24 టెక్నికల్ సింపోజియం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోస్టర్‌ను వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు సోమవారం ఆవిష్కరించారు. ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో డ్రోన్ టెక్నాలజీ, పీబీసీ డిజైన్, సర్క్యూటిక్స్, క్విజ్, పేపర్ ప్రెజెంటేషన్ తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తారు. వర్సిటీ విద్యార్థులతో పాటు, అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొంటారని ఈసీఈ విభాగాధిపతి లీలాకుమారి తెలిపారు.

నిష్పక్షపాతంగా కేసులు నమోదు చేయండి

జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్

కాకినాడ సిటీ: ఫ్లయింగ్ స్క్వాడ్ టీం (ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీంలు (ఎస్ఎస్‌టీ) ముమ్మర తనిఖీలు చేసి, నిష్పక్షపాతంగా కేసులు నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సీజర్ మేనేజ్‌మెంట్, ఎంసీసీ, సీ విజిల్ యాప్ ఫిర్యాదులు తదితర అంశాలపై జిల్లాలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలకు సంబంధించి కాకినాడ జెడ్పీ సమావేశ మందిరంలో శిక్షణ నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన, ఇతర నోడల్ అధికారులు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.17.94 కోట్ల విలువైన మద్యం, నగదు, ఇతర సామగ్రిని సీజ్ చేశారన్నారు. ఇందులో ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బృందాల ద్వారా రూ.13.48 కోట్లు సీజ్ చేసినట్టు చెప్పారు. ఆయా బృందాలు సమన్వయంతో పని చేసి, ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. నగదు, లిక్కర్, ఇతర వస్తువులు సీజ్ చేసినప్పుడు నిష్పక్షపాతంగా వ్యవహరించి, ధైర్యంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. సీజర్ రిపోర్టులను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల వాహనాలకు జీపీఎస్ అమర్చినట్టు చెప్పారు. ఆయా బృందాల పనితీరుపై అధికారులు నిత్యం పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎన్నికల చివరి రోజుల్లో చురుగ్గా వ్యవహరించి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.

టెన్త్ ఫలితాల్లో బాలికల హవా


సాయి అనూహ్య


పూజా భవాని


దదాల సాత్విక


కె.చరిష్మా


సాయిమహాలక్ష్మి


డి.పూజ


కళా తేజస్వినిదేవి


గంగరాకేష్


- కాకినాడ రూరల్‌లో 79.4 శాతం బాలికల ఉత్తీర్ణత
- 82.47 శాతం సాధించిన అర్బన్ పాఠశాలలు


కాకినాడ రూరల్: పదో తరగతి ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. కాకినాడ రూరల్ మండలంలో మొత్తం 830 మంది బాలికలకు 659 మంది 79.4 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. మండలంలోనే అత్యధికంగా కాకినాడ రూరల్ తూరంగిపేట జెడ్పీ స్కూల్ విద్యార్థిని దాట్ల నాగసాయి అనూహ్య 600కు 584 మార్కులు సాధించింది. అనూహ్య తండ్రి రామరాజు ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ద్వితీయ స్థానంలో రమణయ్యపేట ఏపీఎస్పీ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జొన్నలగడ్డ పూజా భవాని 582 మార్కులు సాధించింది. మండలంలో తెలుగు, ఇంగ్లిష్ మీడియం నుంచి ప్రభుత్వ, జెడ్పీ స్కూళ్ల నుంచి 1,657 మంది పరీక్ష రాశారు. వీరిలో 1,123 మంది ఉత్తీర్ణులు కాగా, 67.77 శాతం లభించింది. తమ్మవరం జెడ్పీ స్కూల్ 96.88 అత్యధిక శాతం సాధించింది. పి.వెంకటాపురం డాక్టరు బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 78 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా, వీరిలో 73 మంది పాస్ అయ్యారు. కాగా 500 మార్కులు పైబడి 14 మంది సాధించినట్టు ప్రిన్సిపాల్ సుశీల తెలిపారు. పాఠశాలలో అత్యధికంగా దడాల సాత్విక 563, కె.చరిష్మా 559 మార్కులు పొందారు.

కరపలో 95.9 శాతం ఉత్తీర్ణత

కరప: మండలంలో పది పరీక్షల్లో 95.9 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓలు కె.బుల్లికృష్ణవేణి, పి.సత్యనారాయణ తెలిపారు. జెడ్పీ స్కూళ్లతో పాటు, మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం విద్యార్థులు మొత్తం 886 మంది టెన్త్ పరీక్షలు రాశారు. వీరిలో 850 మంది ఉత్తీర్ణులై 95.9 శాతం సాధించారు. బాలికలు 418కి 403 మంది(96.4 శాతం), బాలురలో 468కి 447 మంది(95.5 శాతం) ఉత్తీర్ణులయ్యారు. కరప హైస్కూలు విద్యార్థిని బి.చరిష్మా సాయిమహాలక్ష్మి 580 మార్కులతో మండల ఫస్ట్ వచ్చింది. కరప, పెద్దాపురప్పాడు హైస్కూలు విద్యార్థినులు డి.పూజ, టి.కళాతేజస్వినిదేవి 579, పెద్దాపురప్పాడు హైస్కూలు విద్యార్థి ఎస్.గంగరాకేష్ 577, కరప, గొర్రిపూడి విద్యార్థులు బి.అయ్యప్ప, సీహెచ్ సత్యవతి 576 మార్కులు పొందారు. తొమ్మిది స్కూళ్లలో బాలికలే స్కూలు ఫస్ట్ రావడం విశేషం. గురుకుల విద్యాలయంలో 48 మంది ఉత్తీర్ణులై నూరు శాతం సాధించారు. వీరిలో ఎల్.హేమాద్రి 560 మార్కులతో ఫస్ట్ వచ్చాడు. వేళంగి, కూరాడ, వేములవాడ జెడ్పీ స్కూళ్లు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. వేళంగిలో శ్రీకాకుళపు చైతన్యశ్రీ సాయిమహి 572, కూరాడలో ఎం.స్వరూప 547, వేములవాడలో ఉలిసి మహాలక్ష్మి 564 మార్కులతో స్కూళ్ల ఫస్ట్ వచ్చారు. గొర్రిపూడిలో సీహెచ్ సత్యవతి 576, పెద్దాపురప్పాడులో టి.కళాతేజస్వినిదేవి 579, నడకుదురులో వజ్రపు లక్ష్మీమాధురి 563, గురజానాపల్లిలో బి.భారతిప్రియదర్శిని 560, అరట్లకట్టలో తిరంశెట్టి మణికంఠ 573, కరపలో బి.చరిష్మా సాహి మహాలక్ష్మి 580 స్కూళ్ల ఫస్ట్ సాధించారు.

82.47 శాతం సాధించిన అర్బన్ పాఠశాలలు


ఆకుల సూర్యతేజ


సహస్ర సాయిశ్రీ

బాలాజీచెరువు: నగరంలోని మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 4,750 మంది హాజరు కాగా, 3,915 ఉత్తీర్ణత సాధించారు. బాలురు 2,246లో 1,840 మంది, బాలికలు 2,504లో 2,075 మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక శ్రీనగర్ అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ కోర్సు నగర పాలక సంస్థ విద్యార్థులు 76కు 75 మంది ఉత్తీర్ణత సాధించి ప్రథమంగా నిలిచారు. ఆకుల సూర్యతేజ 593, తాడేపల్లి సహస్ర సాయిశ్రీ 585, యుద్దనపూడి సహస్ర 584, దర్మాడి నాగనందిని 583, మేకల అమృతస్వామి 533, ఆమజూరి వెంకటయామిని 533 సాధించి ప్రభుత్వ పాఠశాలల సత్తా చూపించారు.